بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ نَحْمَدُهٗ وَنُصَلِّى عَلٰى رَسُوْلِهِ الْكَرِيْمِ وَعَلٰى عَبْدِهِ الْمَسِيْحِ الْمَوْعُوْدِ

**Summary of Friday Sermon Hadhrat Khalifatul Massih vth 29.07.2016 (Telugu)**

**దుర్మార్గులు ఇస్లాం పేరున చేయుచున్న ప్రతి దాడి గతము కంటే ఎక్కువ మన బాధ్యతలను మనకు గుర్తుచేయునని అహ్మదీయులమైన మనము గుర్తుంచుకోవలెను. ఇస్లాంను అపనిందకు గురిచేయుచున్న ప్రతి చర్య తరువాత నా దృష్టిలో ధర్మమునకు పునాది శాంతి, సంధి అని మనము ప్రపంచమునకు తెలుపవలెను. అల్లాహ్ తఆలా శుభములను ఆకర్షించుటకు దుఆలు, సదఖాల వైపు అధి శ్రద్ధ చూపించవలసిన అవసరమున్నది. పవిత్ర ఖుర్ఆన్‌లో యున్న అనేక దుఆలను అల్లాహ్ తఆలా శుభములను ఆకర్షించుటకు చదువవలెను.**

*హజ్రత్ అమీరుల్ మొమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ 27.07.2016 తేదీన మస్జిద్ బైతుల్ ఫుతూహ్ - లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము*

తషహ్హుద్, తఅవ్వుజ్, తస్మియ, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఈ క్రింది సూక్తిని పఠించిరి.

నేడు ప్రపంచ స్థితిగతులు ఎంతో వేగంగా క్షిణించుచున్నవి. కాని దురదృష్టమేమనగా పలు ముస్లిం వర్గములు ఇందుకు కారణమగుచున్నవి. ఇస్లాం శత్రుత్వ శక్తులు వారిని ఆవహించుటకు ప్రయత్నించుచున్నవని ముస్లిం దేశ నేతలు, వారి సహాయకులు అర్థం చేసుకోవడం లేదు. ఇస్లాం పేరున, జిహాద్ మాటున చేయుచున్న హింసలకు ఇస్లాం బోధనతో దూరపు సంబంధము కూడ లేదు. తమ పౌరులపై దౌర్జన్యము చేయుచున్న ప్రభుత్వములకు కూడ ఇస్లాం బోధనతో ఎలాంటి సంబంధము లేదు. ఉగ్రవాదులు ఇస్లాం పేరున ముస్లిమేతరులను హతమార్చుచున్నారు. కాని అంత కంటే ఎక్కువ ముస్లిములను హతమార్చుచున్నారు. ఇందులో అమాయకలున్నారు, పిల్లలు, వృద్ధులు, స్త్రీలు కూడ అనగా అందరున్నారు. ముస్లిం దేశముల శక్తి దిన దినము క్షీణించిపోవుచున్నది. ఇదే విషయమును అనగా ముస్లిం ప్రభుత్వములు శక్తివంతం కాకూడదని ఇస్లాం వ్యతిరేక శక్తులు కోరుచున్నవి. ముస్లిం దేశ నేతలు, వారి సహాయకులు ఇస్లాం బోధనను అర్థం చేసుకోరు, చేసుకొనుటకు సిద్ధముగా కూడ లేరు. అల్లాహ్ తఆలా పంపించిన ఇమామ్‌ను, సంస్కర్తను ఉపదేశమును వినుటకు తిరస్కరించుచున్నవి. అల్లాహ్ తఆలా స్వయముగా తన వాగ్దానము ప్రకారము, ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణి ప్రకారము ఈ కాలములో ఇస్లాం నిజమైన బోధనను ప్రపంచములో జారీ చేయుటకు వారిని పంపెను. ఫలితముగా మనము చూస్తున్నదేమిటనగా శాంతి, న్యాయమును స్థాపించు అతి పెద్ద దావా గలదైన, ఇస్లాం ప్రభుత్వములను శాంతి, న్యాయమును స్థాపించాలని, ఇదే ఇస్లాం ప్రభుత్వముల అతి పెద్ద బాధ్యత అని తెలిపినను వారే శాంతి, న్యాయమును బద్ధలు చేయుచున్నారు. అశాంతి చేలరేగుచున్న ప్రతి ముస్లిం దేశములో, స్వార్థపరులు దీనితో స్వలాభము పొందుచున్నారు, దీనికి కారణమేమనగా ప్రభుత్వములు ప్రజల మేలు, మంచి కొరకు పని చేసే బదులు తమ లాభములకు ప్రాధాన్యతనిచ్చుచున్నవి. ముస్లిములను ముస్లిములే హతమార్చుచున్నారు. నేతలలో సహనం లేదు. తుర్కీలో కొద్ది రోజుల క్రితం తిరుగుబాటు జరిగినది. నిస్సందేహంగా ఈ తిరుగుబాటు ఇస్లాం బోధనానుసారము Justified కాదు. కాని దీని ఫలితముగా ప్రభుత్వము చేపట్టిన చర్యలు లేదా చేపడుచున్న చర్యలు హింసాత్మకమైనవి. కుట్రలో భాగస్వాములు కాకున్నను రాజకీయంగా ప్రభుత్వమునకు వ్యతిరేకంగా యున్న వారందరిపైన చర్యలు చేపట్టినది. ఇదంతా చూసి కూడ ముస్లిం నేతలకు అర్థము కావడం లేదు. ముస్లిములై యుండకపోయినను ఆలోచించి చర్యలు చేపట్టాలని వివేకము కోరును. కనుక ఈ ముస్లిం దేశముల కొరకు ఈ రోజులలో చాలా దుఆలే చేయవలసిన అవసరం యున్నది. అల్లాహ్ తఆలా వీరికి తెలివిని ప్రసాధించుగాక!

ఉగ్రవాద సంస్థలు ఈ పశ్చిమ దేశములలో అమాయక ప్రాణాలను హతమార్చు హింసాత్మక, క్రూరమైన

చర్యలు చేపట్టి ఇస్లాంను అపనిందకు గురిచేయడం మొదలు పెట్టినవి. ఇస్లాంను అపనిందకు గురి చేయుటకు ఇస్లాం వ్యతిరేక శక్తులే వీరితో ఇటువంటి పనులు చేయించినను ఆశ్చర్యపడాల్సిన అవసరం లేదు. వీరికి సహకరించే పేరున ఆయా దేశములలో స్థావారలను ఏర్పాటు చేసుకొనుటకు ఒక కారణము వారికి లభించును.

నిజమైన ఇస్లాం బోధనను వారికి తెలిపినచో అమాయకులను హతమార్చడం, విమానాశ్రయములలో, రేల్వే స్టేషన్లలో ప్రయాణికులైన పిల్లలు, స్త్రీలు, వృద్ధులను హతమార్చడం, చర్చిలలో చొరబడి ప్రజలను, పాద్రీలను హతమార్చడం ఇస్లాం బోధన కాదని వారికి తెలిసియుండెడిది. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం యుద్ధములో సైన్యమును పంపించినప్పుడు ఇట్లు ఆదేశించేవారు. స్త్రీలను, పిల్లలను, వృద్ధులను, పాద్రీలను, సన్యాసులను హత్య చేయకుము. ఆయుధము పట్టని, లేదా ఏదో ఒక రకంగా ముస్లిములకు వ్యతిరేకంగా యుద్ధములో పాల్గొనని వ్యక్తిని హత్య చేయడం అటుంచితే ఎలాంటి నష్టము కలిగించకూడదు. (నేడు వీరు చేయుచున్న పని) పవిత్ర ఖుర్‌ఆన్ లేదా ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం బోధన కాదు. వారి సల్లం లేదా వారి ఖులఫాయె రాషిదీన్, వారి సహాబాల నిజ్వానుల్లాహ్ అలైహిమ్ కార్యములతో కూడ నిరూపితం కాదు. మన ధర్మము పేరు అల్లాహ్ తఆలా ఇస్లాం అని సూచించెను. ఉగ్రవాదమును, కఠినత్వమును, దౌర్జన్యమును ఈ పేరే రద్దు చేయును. శాంతి, సంధి, భద్రతల సందేశమిచ్చును. శాంతిలో యుండి, శాంతిని ఇచ్చుటయే ఇస్లాం అర్థము.

అల్లాహ్ తఆలా పవిత్ర ఖుర్‌ఆన్‌లో ఇట్లనెను. وَاللّٰهُ يَدۡعُوۡۤا اِلٰى دَارِ السَّلٰمِ‌ؕ (యూనుస్:26) అనగా అల్లాహ్ తఆలా భద్రత, శాంతి గృహము వైపు పిలుచును. ఒక నిజమైన ముస్లిం నమాజ్ చదివినప్పుడు అల్లాహ్ తఆలా కరుణ, అతని శుభమును యాచించును. ఒక ముస్లిం నమాజ్ చదివినప్పుడు అల్లరి, గర్వము, నేరములు, పాపముల నుండి దూరముండును. నమాజ్ పాపము, అయిష్టమైన పనుల నుండి నిలువరించునని అల్లాహ్ తఆలా తెలిపెను. సలాంను జారీ చేయుమని, శాంతిని వ్యాపింపజేయుమని ఇస్లాం సూచించును. సలాం చెప్పుట ముస్లిముల వరకు మాత్రమే పరిమితం కాదు. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హయాంలో కుల మతాలకతీతంగా అందరికి సలాం అందించబడేది. ఏ ఆదేశమును చూసినా శాంతి, సంధి, భద్రత ధర్మమే ఇస్లాం. ప్రపంచ హృదయములను గెలవదచినచో, ఇస్లాంను ప్రపంచములో వ్యాపింపజేయదచినచో ఉగ్రవాదము, స్వార్థపరులైన ఉలమాల విద్యతో కాక దీని అందమైన బోధనతో సాధ్యమగును. అల్లాహ్ తఆలా ఎవరిని ఈ కాలములో ఇమామ్‌గా చేసినాడో అతడే మార్గదర్శనము చేయగలడు. హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాతు వస్సలాం ఒక చోట ఇట్లనిరి. ఇస్లాం తన విద్యను రెండు భాగములుగా చేసెను. ఒకటి అల్లాహ్ హక్కులు. రెండవది ప్రాణుల హక్కులు. అల్లాహ్ హక్కు ఏమనగా అతన్ని విధేయతార్హునిగా భావించవలెను. ప్రాణుల హక్కు ఏమనగా అల్లాహ్ తఆలా ప్రాణులతో సానుభూతిగా వ్యవహరించుము. ధర్మము వేరే అయినందున ఒకరిని బాధకు గురి చేయడం మంచి పద్ధతి కాదు. సానుభూతి, సత్ప్రవర్తన వేరే విషయము. ధర్మము వేరే అగుట మరో విషయము.

అల్లాహ్ హక్కును గుర్తించి, పరస్పర హక్కులను గుర్తించు అను ఈ బోధనను అనుసరించి, ముస్లిములు మరల ప్రపంచములో వైభవమును స్థాపించగలరు. కులమతాల కతీతంగా మానవులలో ఆప్యాయత, ప్రేమానురాగమును కల్పించుటకు ప్రయత్నించుము. హింసతో అమాయకులను హతమార్చే బదులు ఇస్లాం శాంతి, సంధి, భద్రత ఖడ్గముతో హృదయములను గాయపరచి అల్లాహ్ తఆలా, అతని ప్రవక్త పాదముల వద్ద పడవేయుము. దుర్మార్గులు ఇస్లాం పేరున చేయుచున్న ప్రతి దాడి గతము కంటే ఎక్కువ మన బాధ్యతలను మనకు గుర్తుచేయునని అహ్మదీయులమైన మనము గుర్తుంచుకోవలెను. ఇస్లాంను అపనిందకు గురిచేయుచున్న ప్రతి చర్య తరువాత నా దృష్టిలో ధర్మమునకు పునాది శాంతి, సంధి అని మనము ప్రపంచమునకు తెలుపవలెను. ఇస్లాంను అనుసరించేవారిలో ఎవరైనా శాంతి, భద్రతకు విఘాతం కలిగించే ఇటువంటి చర్యకు పాల్పడినచో అది ఆ వ్యక్తి లేదా వర్గ, స్వలాభమును పొందుటకు అగును. ఇస్లాం బోధనతో దీనికి ఎలాంటి సంబంధము లేదు. ఇవన్నియు అక్రమమైనవి. ఇలా వ్యవహరించువారిపై ఈ బాధ్యత పడును. ఇస్లాం బోధనపై కాదు.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. ప్రపంచమునకు ఇస్లాం నిజమైన బోధనను అందించే ఎంతో పని ఇంకా యున్నది. ఒక రకంగా ఇస్లాం పరిచయం జమాఅత్ ద్వారా చాలా వరకు అందినది. కాని సంతృప్తికరంగా ఈ పని జరిగినదని మనము అనలేము. వ్యతిరేకత ఎదురగుచున్న ఈ కాలములో మనము ఎంతో వివేకము, శ్రమతో పని చేయవలసిన అవసరమున్నది. నిస్సందేహముగా ఇస్లాం ప్రపంచములో వ్యాప్తి చెందు ధర్మమే. ఇన్ షా అల్లాహ్. ఇస్లాం ద్వితీయ ప్రచారము ఇక అహ్మదియ్యత్ ద్వారా జరుగునను విషయములో కూడ సందేహం లేదు. ఇన్ షా అల్లాహ్. అల్లాహ్ తఆలా దీనిని నిర్ణయించియున్నాడు. మనము మన జీవితములో ఈ అభివృద్ధి దృశ్యములను తిలకించు అనుగ్రహము లభించాలని, మన లోపములు, తప్పిదములు ఈ అభివృద్ధిని మనతో దూరము చేయకూడదని మనము ప్రయత్నము చేయవలెను, దుఆ చేయవలెను. తమ క్షమాపణ, అల్లాహ్ తఆలా శుభములను ఆకర్షించుటకు మనము ప్రయత్నము, శ్రమ చేయవలసిన అవసరమున్నది. నేను చెప్పినట్లు ఇస్లాం వ్యతిరేక శక్తులు కూడ మనకు వ్యతిరేకంగా యున్నవి. స్వార్థపరులైన ఉలమాల అనుచరులు కూడ మనకు వ్యతిరేకంగా యున్నారు. కాని మనము ప్రతి భయమును దూరము చేసి, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కార్యమును పూర్తి చేయుటకు ప్రయత్నించవలెను.

నేడు ప్రపంచ స్థితిగతుల దృష్ట్యా ప్రతి అహ్మదీ ప్రతి దుష్కార్యము నుండి దూరముండుటకు, జమాఅత్ పరంగా ప్రతి చోట జమాఅత్ దుష్టుల దుష్టత్వము నుండి దూరముండుటకు మనము దుఆలు, దానముల వైపు దృష్టి సారించవలెను. నేను చెప్పినట్లు ఈ రోజులలో స్థితులు దిన దినము క్షీణించుచున్నవి. ఇస్లాంను అపనిందకు గురిచేయుచున్న, ఇస్లాం పేరున హింసకు పాల్పడి అల్లాహ్ తఆలా ధర్మమును నిందారోపణకు గురి చేయుచున్న దుష్టుల దుష్టత్వమును అల్లాహ్ తఆలా వారి పైనే పడవేయు గాక! అల్లాహ్ తఆలా వారిని త్వరగా శిక్షించుగాక! సర్వ ఆపదలను, కష్టమును దూరము చేయుగాక! ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం దుఆల వైపు దృష్టి కలిగించుచు ఒక సందర్భమున ఇట్లనిరి. దుఆ ద్వారము ఎవరి కొరకు తెరవబడినదో అతని కొరకు కరుణ ద్వారములు తెరవబడినవి. అల్లాహ్ తఆలాతో యాచించు విషయములలో అన్నిటికంటే ఎక్కువ ఇష్టమైనది భద్రతను యాచించుట. అతని భద్రతలో వచ్చుట అతనికి ఇష్టము. అనంతరం రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. ఇప్పటికే వచ్చిన ఆపద కంటే రాబోవు ఆపద విషయములో దుఆ ఎక్కువ లాభము కలిగించును. ఓ దైవ దాసులారా! మీరు దుఆ చేయుట అనివార్యము. మరో సందర్భమున వారిట్లనిరి. అల్లాహ్ దృష్టిలో దుఆ కంటే ఎక్కువ గౌరవమైనది మరో విషయము లేదు. మరల దానముల గురించి ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. ఆపదలు, అగ్ని నుండి రక్షింపబడుటకు దానములు చేయుము. దానము చేయుట ప్రతి ముస్లిం కర్తవ్యమని కూడ వారనిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక సందర్భమున ఇట్లనిరి. దానము, దుఆతో ఆపద తొలగిపోవును. దుఆ ఆమోదము కొరకు మానవుడు తనలో పవిత్ర మార్పు కలిగించుకొనుట అనివార్యము. దుష్కార్యముల నుండి దూరముండకపోయినచో, అల్లాహ్ తఆలా హద్దును దాటినచో దుఆలలో ఎలాంటి ప్రభావము యుండదు.

కనుక అల్లాహ్ తఆలా కరుణలను ఆకర్షించు వారమగుటకు అల్లాహ్ తఆలా హద్దులలో యుండుచు, దుఆలు, దానముల వైపు అధిక దృష్టి సారించుచు అధికాధికముగా మనము ప్రయత్నము చేయవలెను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక సందర్భమున మనకు దుఆల వైపు దృష్టి కలిగించుచు ఇట్లనిరి. నేను సదా దుఆ చేయుదును. కాని మీరు కూడ సదా దుఆ చేయవలెను. నమాజులు సలుపుచు పశ్చత్తాపము పడవలెను. ఈ స్థితి ఏర్పడినప్పుడు అల్లాహ్ తఆలా రక్షించును. కుటుంబము మొత్తంలో ఒక్క వ్యక్తి ఇలా యున్నను అతని వలన అల్లాహ్ తఆలా మొత్తం కుటుంబమును రక్షించును. ప్రత్యేక విశ్వాసము కలిగిన వారిని అల్లాహ్ తఆలా రక్షించును. మరల వారిట్లనిరి. అల్లాహ్ తఆలా ఎన్నడు ఒక సత్యవంతున్ని వీడడు. ప్రపంచమంతయు అతనికి శత్రువుగా మారినను అది అతనికి ఎలాంటి నష్టము కలిగించలేదు. అల్లాహ్ తఆలా చాలా శక్తివంతుడు, అధికారి. మానవుడు

తన విశ్వాస శక్తితో అతని రక్షణలోకి వచ్చును. అతని శక్తి, అధికార విచిత్రాలను చూడును. తద్వారా అతనిపై ఎలాంటి అగౌరవ స్థితి రాదు. అల్లాహ్ తఆలా ఎంతో శక్తివంతుడని, తన విషయములో విజయుడని గుర్తుంచుకొనుము. నిజమైన హృదయముతో నమాజులు సలుపుము. తమ సమస్త బంధువులకు, చిరంజీవులకు ఇదే బోధన అందించుము. పూర్తిగా దేవుని వాడైన వ్యక్తికి ఎలాంటి నష్టము కలుగదు. నష్టమునకు పునాది పాపము.

అల్లాహ్ తఆలా మనకు పవిత్ర ఖుర్ఆన్‌లో కూడ కొన్ని దుఆలు నేర్పించెను. వాటిని చదువవలెను, అర్థము చేసుకొని చదువవలెను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కూడ ఇటు వైపు చాలా దృష్టి మళ్లించినారు. رَبَّنَآ اٰتِنَا فِي الدُّنْيَا حَسَنَةً وَّفِي الْاٰخِرَةِ حَسَنَةً وَّقِنَا عَذَابَ النَّارِ۔ (అల్ బఖరహ్: 102) అనగా ఓ మా ప్రభువు మాకు ప్రపంచము నందు కూడ సౌభాగ్యములు ప్రసాధించుము. పరలోకము నుందు కూడ సౌభాగ్యములను ప్రసాధించుము. మమ్ము నరకాగ్ని నుండి రక్షించుము. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం దీని గురించి ఇట్లనిరి. మానవునికి తన మనసు సుఖము కొరకు రెండు విషయములు అవసరముండును. ఒకటి ప్రపంచపు కొద్ది జీవితములో ఎదురయ్యే ఆపదలు, కష్టములు, ఇబ్బందుల నుండి దూరముండుట, రెండవది అల్లాహ్ తఆలా నుండి దూరము నేరములు, పాపములు, ఆధ్యాత్మిక వ్యాధుల నుండి మోక్షము పొందుట.

మరో దుఆ ఇట్లు గలదు. رَبَّنَا اغْفِرْلَنَا ذُنُوْبَنَا وَاِسْرَافَنَا فِيْٓ اَمْرِنَا وَثَبِّتْ اَقْدَامَنَا وَانْصُرْنَا عَلَى الْقَوْمِ الْكٰفِرِيْنَ۔ (ఆలె ఇమ్రాన్: 148) అనగా ఓ మా ప్రభువు! మా పాపములను క్షమించుము. హద్దులు మీరిన మా నడవడిని క్షమించుము. అవిశ్వాసులకు ఎదురొడ్డి దృఢముగా నిలుచుటకు మాకు సాయపడుము. అల్లాహ్ తఆలా పాపములను క్షమించువాడు కానిచో ఇలాంటి దుఆ నేర్పించేవాడు కానే కాదు.

పవిత్ర ఖుర్ఆన్‌లో మరో దుఆ ఇట్లు గలదు. رَبِّ اِنِّيْ لِمَآ اَنْزَلْتَ اِلَيَّ مِنْ خَيْرٍ فَقِيْرٌ۔ (అల్ ఖసస్: 25) అనగా ఓ నా ప్రభువు! నిశ్చయముగా నీవు నా వైపు పంపు ప్రతి మంచి పినికి నేను యాచకుడనే. ఈ దుఆ కూడ చేయవలెను. పవిత్ర ఖుర్ఆన్‌లో ఇంకా అనేక దుఆలు గలవు. అల్లాహ్ శుభములను ఆకర్షించుటకు వాటిని చదువుచుండవవలెను. నేను చెప్పినట్లు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. మానవుడు స్వచ్ఛమై అతనితో యాచించినచో వాటిని ఆమోదించుటకే అల్లాహ్ తఆలా పవిత్ర ఖుర్ఆన్‌లో ఈ దుఆలను ప్రస్తావించెను.

ఇంకా ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం దుఆలు యున్నవి., హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం దుఆలు యున్నవి. ఒక దుఆ గురించి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. నాకు దైవవాణి ద్వారా ఇది అందినది. అనగా అల్లాహ్ తఆలా నాకు ఈ దుఆ నేర్పించెను. رب كل شيءٍ خادمك رب فاحفظني وانصرني وارحمني۔ నా హృదయములో ఇట్లు ఆలోచన కలిగించబడెను. ఇది గొప్ప నామము. ఈ వాక్యములను చదివినవారు ప్రతి ఆపద నుండి మోక్షము పొదుతారు.

జమాఅత్‌ను మొత్తంగా, వ్యక్తిగతంగా జమాఅత్ సభ్యులను అల్లాహ్ తఆలా ప్రతి నష్టము నుండి రక్షించుగాక! వ్యతిరేకుల కుట్రను తిరిగి వారి పైనే వేయుగాక. ముస్లిములకు వివేకము, తెలివిని ప్రసాధించుగాక! అల్లాహ్ తఆలా పంపినవారి పిలుపును వారు వినుదురు గాక! ఏకైక సమాజముగా మారి ఇస్లాం శాంతి, అందమైన బోధనను ప్రపంచములో స్థాపించు, వ్యాపింప జేయువారమగుదుము గాక! (ఆమీన్)

BOOK POST (PRINTED MATTER)

To,
..................................................................
..................................................................
..................................................................